RNI NO:APTEL /2023/90201

POST REGD NO :NSV/15/2026-28

రాజధాని

తెలుగు దినపత్రిక

వాయిస్

web : www.rajadhanivoice.in rajadhanivoicedaily@gmail.com

రాజధాని వాయిస్ TELUGU DAILY

విలేఖరులు కావలెను

రాజధాని వాయిస్ తెలుగు దినపత్రికలో కోనసీమ గుంటూరు,పల్నాడు,జిల్లాలలో స్టాఫర్లు నియోజకవర్గాలకు ఇంచార్జులు మరియు మండలాల వారిగా విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించగలరు.

9030343195

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

సంపుటి : 02 | సంచిక : 358 | 18 బుధవారం నవంబర్ 2026 | ఎడిటర్ : పాగళ్ల పూర్ణచంద్రరావు | పేజీలు : 4 | వెల : రూ.1/-

అక్వాన్ తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి

- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- తుఫాన్ పరిస్థితిపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన ముఖ్యమంత్రి
- 19, 20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు పంపాలని సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశం



అమరావతి, రాజధాని వాయిస్ : : అక్వాన్ తుఫాన్ ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. తుఫాన్‌కు సంబంధించిన తాజా పరిస్థితులు, ముందస్తు చర్యలపై మంగళవారం ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తుఫాన్ కదలికలు, దాని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కురిసే వర్షాలపై సమీక్షించారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని - 2లో..

అక్వాన్ తుఫాన్ దిశలో మార్పు



- కోనసీమ తీరానికి ముప్పు పొంచి ఉందన్న అంచనా
- కోనసీమ సమీపంలో తీరం దాటే అవకాశం
- కాకినాడ, మచిలీపట్నం మధ్య తీరప్రాంతంపై ప్రభావం
- కోరంగి, ఉప్పాడ ప్రాంతాలపై ఉప్పెన ఆందోళన
- తుఫాన్ కదలికలపై తాజా అంచనాలతో అప్రమత్తత అవసరం

2

రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సాయం అందించండి

- నిర్మలా సీతారామన్‌కు చంద్రబాబు విజ్ఞప్తి
- కేంద్ర ఆర్థిక మంత్రితో ముఖ్యమంత్రి భేటీ
- రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రతిపాదనపై చర్చ
- తుపానులు, ఎల్‌నినోతో జరిగిన నష్టాన్ని వివరించిన సీఎం
- నష్ట అంచనాల నివేదికల ఆధారంగా సాయం కోరిన చంద్రబాబు



న్యూఢిల్లీ, రాజధాని వాయిస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రాయలసీమను ఉద్యానవన పంటల కేంద్రంగా అభివృద్ధి చేసే హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు ప్రతిపాదనలను అమలు చేసేందుకు నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు రాష్ట్ర వ్యవసాయ రంగానికి కీలకమని చంద్రబాబు వివరించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనకు సంబంధించిన అంశాలను పరిశీలించి, అమలుకు అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని అభ్యర్థించారు. - 2లో..

ఎన్టీఆర్ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన నారా భువనేశ్వరి

- గండిపేటలో కొనసాగుతున్న పనుల పురోగతిపై సమీక్ష
- విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల పరిశీలన
- విద్యార్థులతో మాట్లాడి వారి అభిప్రాయాల సేకరణ
- మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యం



హైదరాబాద్, **రాజధాని వాయిస్ : :** గండిపేటలోని ఎన్టీఆర్ పాఠశాలను నారా భువనేశ్వరి సందర్శించి అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. పాఠశాలలో చేపడుతున్న మార్పులు, మెరుగుదల పనుల ప్రస్తుత స్థితిగతులను సమీక్షించారు. పనులు ఏ మేరకు పూర్తయ్యాయి, ఇంకా చేపట్టాల్సిన అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. - 2లో..

కోనసీమలో అదుపులోకి వచ్చిన ఓఎన్‌జీసీ గ్యాస్ లీకేజీ

- తాడిమెరక రీడ్రిల్లింగ్ పాయింట్ వద్ద ఉదయం ఘటన
- సాయంత్రానికి లీకేజీని అరికట్టిన అధికారులు
- పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతర సమీక్ష
- ద్వారా అధికారుల పర్యవేక్షణ, ముందస్తు చర్యలు



ఐపీఎల్‌కు ధోని రిటైర్ మెంట్..

- ఇక సీఎస్కేలో ఈ కొత్త రోల్..



తుపాన్‌ను ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి

ప్రభావం తగ్గేవరకు గ్రామాల్లోనే ఉండండి

అధికారులకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశం



అమరావతి, రాజధాని వాయిస్ : : ఇటీవల సంభవించిన రెండు తుపాన్లకు స్పందించినట్లుగానే అక్వాన్‌ను ఎదుర్కొనేందుకు కూడా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆదేశించారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రజలకు ఆహారం, తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో తన పరిధిలోని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్షించారు. తీవ్ర తుపాను సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నష్టనివారణ చర్యలపై దిశానిర్దేశం చేశారు. తుపాను ప్రభావం తగ్గేవరకు క్షేత్రస్థాయి సిబ్బందితో సహా యంత్రాంగమంతా గ్రామాల్లోనే ఉండాలని ఆదేశించారు. 'రెడ్ ఎలర్ట్ జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి. తీర, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. పోలీస్, రెవెన్యూ, విద్యుత్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ తదితర విభాగాలను సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాల'ని ఆదేశించారు. అక్వాన్ తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని హోంమంత్రి అనిత అధికారులను ఆదేశించారు.విపత్తుల నిర్వహణ సంస్థ, రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీ అధికారులతో మంగళవారం ఆమె సమీక్షించారు.

ఆసియాన్ దేశాలతో సహకార బలోపేతానికి ఐదు కీలక కార్యక్రమాలు ప్రకటించిన మోదీ



- మనీలా వేదికగా 23వ ఆసియాన్--భారత్ శిఖరాగ్ర సదస్సు
- సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య పురోగతిపై నేతల సమీక్ష
- సముద్ర, అంతరిక్ష, కీలక ఖనిజ రంగాల్లో సహకారానికి ప్రణాళికలు
- ఆసియాన్ పర్యాటకులకు ఉచిత ఈ-వీసాల ప్రకటన

న్యూఢిల్లీ, రాజధాని వాయిస్ : ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో నిర్వహించిన 23వ ఆసియాన్--భారత్ శిఖరాగ్ర సదస్సులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసియాన్ దేశాల ఐక్యత, కేంద్రస్థానానికి భారత్ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. శాంతియుత, స్వేచ్ఛాయుత, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంతం నిర్మాణమే భారత్, ఆసియాన్ దేశాల ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు.భారత్--ఆసియాన్ సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఇప్పటివరకు సాధించిన పురోగతిని మోదీ, ఆసియాన్ దేశాల నేతలు సమీక్షించారు. వివిధ రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించే మార్గాలపై చర్చించారు. ప్రాంతీయ శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి పరస్పర భాగస్వామ్యం - 2లో..

2027--28 కేంద్ర బడ్జెట్‌పై తయారీ రంగం నిపుణులతో నిర్మలా సీతారామన్ సంప్రదింపులు

- మూడో విడత ముందస్తు బడ్జెట్ సమావేశానికి ఆర్థిక మంత్రి అధ్యక్షత
- తయారీ రంగ నిపుణులు, ప్రతినిధులతో చర్చలు
- ఆర్థిక, పరిశ్రమలు, గనులు, కార్పొరేట్ వ్యవహారాల శాఖల కార్యదర్శుల హాజరు



న్యూఢిల్లీ, రాజధాని వాయిస్ :: రానున్న 2027--28 కేంద్ర బడ్జెట్ రూపకల్పనకు సంబంధించి కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మూడో విడత ముందస్తు బడ్జెట్ సంప్రదింపుల సమావేశానికి అధ్యక్షత వహించారు. న్యూఢిల్లీలో మంగళవారం తయారీ రంగానికి చెందిన నిపుణులు, ప్రముఖులతో ఈ సమావేశం నిర్వహించారు. బడ్జెట్ రూపకల్పనలో వివిధ రంగాల అభిప్రాయాలను తెలుసుకునే ప్రక్రియలో భాగంగా ఈ సంప్రదింపులు చేపట్టారు.తయారీ రంగానికి చెందిన నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రానున్న కేంద్ర బడ్జెట్‌లో తయారీ - 2లో..

రాజమహేంద్రవరం జైలుకు వైకాపా నేత లేళ్ల అప్పిరెడ్డి



గుంటూరు, రాజధాని వాయిస్ : వైకాపా నేత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని పోలీసులు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు. పరామర్శల పేరుతో వైకాపా నేతల హడావిడి వల్ల గుంటూరు జైలు వద్ద ఇబ్బందులు తలెత్తాయి. దీంతో.. అప్పిరెడ్డిని మరో కేంద్ర కారాగారానికి మార్చాలని కోరుతూ స్థానిక 1వ అదనపు జూనియర్ సివిల్ కోర్టులో సోమవారం గుంటూరు జైలు సూపరింటెండెంట్ పిటిషన్ దాఖలు చేశారు. తమ వద్ద ఎమ్మెల్సీకి కల్పించే సదుపాయాలు లేవని, జైలు ఇప్పటికే ఖైదీలతో నిండిపో యిందని, సిబ్బంది తక్కువ సంఖ్యలో ఉన్నారని పేర్కొన్నారు. అప్పిరెడ్డిని పరామర్శించేందుకు పెద్దసంఖ్యలో నేతలు వస్తున్నారని, ఇది జైలు పరిపాలనకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు. తగిన వసతులున్న మరో జైలుకు అప్పిరెడ్డిని తరలించాలని కోరారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం జైలుకు తరలించారు. పరిషత్ ఎన్నికల పోలింగ్ అనంతరం వెంగళాయపాలెం నుంచి బ్యాలట్ బాక్సులను పోలీసులు, సిబ్బంది తరలిస్తుండగా అడ్డగించడం, బ్యాలట్ బాక్సులను ఆధీనంలోకి తీసుకోవడం.. తదితర ఆరోపణలపై అప్పిరెడ్డిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

బావనపాడు నుంచి టీడీపీలో చేరిన వైకాపాకు చెందిన 20 కుటుంబాలు

- నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో చేరికలు
- కండువాలు కప్పి ఆహ్వానించిన మంత్రి అచ్చెన్నాయుడు
- చంద్రబాబు పాలనపై నమ్మకంతో చేరినట్లు వెల్లడి
- కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు



నిమ్మాడ, రాజధాని వాయిస్ : శ్రీకాకుళం జిల్లా సంతబొ మ్మాళి మండలం బావనపాడు గ్రామ పంచాయతీ పరిధికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. నిమ్మాడలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన వారికి ఆయన కండువా లు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషి, ప్రజా సంక్షేమా న్ని లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాలపై ఉన్న నమ్మకంతోనే తెలుగుదేశం పార్టీలో చేరినట్లు ఆయా కుటుంబాల సభ్యులు వెల్లడించారు. ప్రభుత్వ పాలనపై విశ్వాసంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. టెక్కలి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు తమను ఆకర్షించాయని కొత్తగా పార్టీలో చేరిన వారు అచ్చెన్నాయుడికి తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న తీరు తమ నిర్ణయానికి కారణమైందని పేర్కొన్నా రు.పార్టీలో చేరిన వారిలో ఎస్. ప్రకాష్, వల్లమ్మ, నీలమ్మ, కె. రాజు, బి. ధనరాజు, కృష్ణమూర్తి, ఈశ్వరమ్మ, అప్పలస్వామి, విజ య్, తిరుపతమ్మ, యల్లమ్మ, ఈశ్వరరావు, సన్యాసిరావు, రామకృష్ణ తదితరులు ఉన్నారు. వీరంతా బావన పాడు గ్రామ పంచాయతీ పరిధికి చెందినవారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్‌తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా పార్టీలో చేరిన కుటుంబాలకు మంత్రి అచ్చెన్నాయుడు స్వాగతం పలికారు.

కోనసీమలో అదుపులోకి వచ్చిన ఓఎన్‌జీసీ గ్యాస్ లీకేజీ



అమలాపురం, రాజధాని వాయిస్ : కోనసీమ జిల్లాలో ఓఎన్‌జీసీ రీడ్రిల్లింగ్ పాయింట్ వద్ద చోటుచేసుకున్న గ్యాస్ లీకేజీని అధికారులు అదుపులోకి తీసుకొచ్చారు. తాడిమెరక ప్రాంతంలోని రీడ్రిల్లింగ్ పాయింట్ వద్ద మంగళవారం ఉదయం గ్యాస్ లీకేజీ ప్రారంభమైంది. విషయం తెలిసిన వెంటనే ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమై పరిస్థితిని పర్యవేక్షించింది. సాయంత్రానికి అధికారు లు లీకేజీని అరికట్టడంతో స్థానికంగా నెలకొన్న ఆందోళన తగ్గింది. గ్యాస్ లీకేజీ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు స్వయంగా సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఘటనకు సంబంధించిన తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు తనకు తెలియజేయాలని ఆదేశించారు. దీంతో అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితిని పర్యవేక్షిస్తూ తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రికి వివరిస్తూ వచ్చారు.లీకేజీని నియంత్రించే చర్యలు పూర్తయ్యే వరకు రాష్ట్ర ప్రభుత్వ రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్టీజీఎస్) ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించారు. జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించా రు. ఘటన కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుం డా ముందస్తు చర్యలు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించింది.జిల్లా అధికారుల సమన్వయంతో గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. ఉదయం నుంచి కొనసాగిన ప్రయత్నాల అనంతరం సాయంత్రా నికి లీకేజీ అదుపులోకి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో పరిస్థితిపై ముఖ్యమంత్రికి ఎప్పటికప్పుడు సమాచారం అందించారు. ప్రభుత్వ యంత్రాంగం వివిధ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ఘటనను పర్యవేక్షించింది. గ్యాస్ లీకేజీ అదుపులోకి రావడంతో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. పరిస్థితిని నిరంతరం గమనిస్తూ అవసరమైన చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఘటనపై అధికారుల పర్యవేక్షణ కొనసాగిందని, ప్రజలకు ఇబ్బం దులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

అక్వాన్ తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండాలి

స్పష్టం చేశారు. ప్రస్తుతం అక్వాన్ తుఫాన్ చెన్నైకి 610 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 660 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 670 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు అధికారులు వివరించారు. తుఫాన్ కదలికలను నిరంతరం గమనిస్తూ తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులను పరిగణనలోకి తీసుకుని అవసరమైన చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.అక్వాన్ తుఫాన్ ప్రభావంతో ఈ నెల 19, 20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్న నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని చంద్రబాబు తెలిపారు. వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలని, సమాచారం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. తుఫాన్ తీవ్రత, వర్షాల పరిస్థితి, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు స్పష్టమైన వివరాలు తెలియజేయాలని సూచించారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది ద్వారా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నేరుగా సమాచారం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు వాతావరణ హెచ్చరికలు చేరేలా స్థానిక సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాలు, తుఫాన్ పరిస్థితులపై ప్రజలకు అవసరమైన సూచనలు నిరంతరం అందించాలని తెలిపారు.మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చంద్రబాబు అధికారులకు స్పష్టం చేశారు. తుఫాన్ ప్రభావం ఉన్న సమయంలో సముద్రంలో చేపల వేటకు వెళ్లడం ప్రమాదకరమని, మత్స్యకారులకు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు. తీర ప్రాంతాల్లోని ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తుఫాన్ పరిస్థితులు పూర్తిగా సాధారణ స్థితికి వచ్చే వరకు అప్రమత్తత కొనసాగించాలని తెలిపారు.

అక్వాన్ తుఫాన్ దిశలో మార్పు



అమరావతి, నవంబర్ 17 : బంగాళాఖాతంలో కొనసాగుతున్న అక్వా న్ తుఫాన్ కదలికలపై భారత వాతావరణ శాఖ తాజా అంచనాలను వెల్లడిం చింది. తుఫాన్ ఉత్తర వాయువ్య దిశగా కదులుతూ ఈ నెల 19వ తేదీ ఉదయా నికి అతి తీవ్ర తుఫాన్‌గా బలపడే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 20వ తేదీ మధ్యాహ్నం సమయంలో నెల్లూరు నుంచి విశాఖపట్నం మధ్య ఆంధ్రప్రదేశ్ తీరాన్ని దాటవచ్చని తాజా ప్రకటనలో పేర్కొంది. కోనసీమ సమీపంలోనే తుఫాన్ తీరం దాటుతుందనే విషయాన్ని మాత్రం అధికారికంగా నిర్ధారించలేదు. మంగళ వారం ఉదయం 11.30 గంటల సమయానికి తుఫాన్ చెన్నైకి తూర్పున 600 కిలోమీటర్లు, మచిలీపట్నానికి ఆగ్నేయంగా 650 కిలోమీటర్లు, విశాఖపట్నానికి దక్షిణ ఆగ్నేయంగా 660 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. తీరం దాటే సమయంలో గంటకు 120 నుంచి 130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, అప్పుడప్పుడు 145 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని అంచనా వేసింది. కోనసీమ, కాకినాడ, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలకు తుఫాన్ ప్రభావంతో ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటే సమయంలో సముద్ర మట్టానికి అదనంగా ఒకటి నుంచి రెండు మీటర్ల ఎత్తు వరకు అలల ఉద్ధృతి పెరిగి లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఈ నెల 20వ తేదీ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కాకినాడ, పశ్చిమ గోదావరి ప్రాంతాల్లో అలల ఉద్ధృతి ఎక్కువగా ఉండవచ్చని పేర్కొంది. కోరంగి, ఉప్పాడ వంటి తీర ప్రాంతాల ప్రజలు కూడా అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. తుఫాన్ ప్రభావంతో ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్రలో పలుచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు, అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఆంధ్రప్రదేశ్, యానాం తీరాల వెంబడి సముద్రం ఈ నెల 19వ తేదీ సాయంత్రం నుంచి 20వ తేదీ తుఫాన్ తీరం దాటే వరకు అత్యంత అల్లకల్లోలంగా మారవచ్చని హెచ్చరించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లరాదని, తీర ప్రాంతాల్లోని గుడిసెల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించింది.తుఫాన్ మార్గం, తీవ్రతపై వాతావరణ శాఖ ఎప్పటి కప్పుడు తాజా బులెటిన్లు విడుదల చేస్తోంది. తీరప్రాంత ప్రజలు వదంతులను నమ్మకుండా అధికారిక హెచ్చరికలను మాత్రమే అనుసరించాలని, సముద్రతీర ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. ముంపు ప్రమా దం ఉన్న ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, అధికారులు సూచించినప్పుడు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అప్రమత్తం చేసింది

ఎన్టీఆర్ పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన నారా భువనేశ్వరి



సందర్శన సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను కూడా ఆమె పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉన్న వసతులు, వాటి వినియోగం గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు వారి అభ్యసనానికి ఎంతవరకు ఉపయోగపడుతున్నాయనే అంశంపై దృష్టి సారించారు.విద్యార్థులతో నేరుగా మాట్లాడిన భువనేశ్వరి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదువుకునే సమయంలో ఎదురవుతున్న పరిస్థితులు, వారికి అందుతున్న సౌకర్యాలపై అభిప్రాయాలను విన్నారు. విద్యార్థుల ఆలోచనలు, సూచనలను తెలుసుకునేందుకు ఆసక్తి చూపారు.విద్యాసంస్థలను బలోపేతం చేసే ప్రతి చర్య పిల్లలకు మెరుగైన అవకాశాలను అందించేందుకు దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు సంతోషంగా చదువుకునేలా, తమ ప్రతిభను అభివృద్ధి చేసుకునేలా అనుకూలమైన అభ్యసన వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి నేర్చుకుంటూ, ఎదుగుతూ తన సామర్థ్యాన్ని పూర్తిస్థాయిలో చాటుకునే పరిస్థితులు ఉండాలన్నదే తమ లక్ష్యమని భువనేశ్వరి తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలతో పాటు విద్యార్థుల అనుభవాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యా ప్రమాణాలను మరింత బలోపేతం చేయవచ్చని ఆమె పేర్కొన్నారు.

రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సాయం అందించండి



రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ఇతర ముఖ్యమైన అంశాలపైనా ఇరువురు చర్చించారు.ఇటీవల రాష్ట్రాన్ని ప్రభావితం చేసిన అర్నబ్, మురసు తుపానులతో పాటు ఎల్‌నినో ప్రభావం కారణంగా జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల వివిధ ప్రాంతాల్లో ఎదురైన నష్టంతో రాష్ట్రంపై ఆర్థిక భారం పడిందని తెలిపారు. ఈ పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.తుపానుల కారణంగా జరిగిన నష్టానికి సంబంధించిన అంచనాలు, వివరాలతో కూడిన నివేదికలను ఇప్పటికే కేంద్రానికి పంపినట్లు చంద్రబాబు గుర్తు చేశారు. ఆ నివేదికలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రానికి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని నిర్మలా సీతారామన్‌ను కోరారు. నష్టాల నుంచి రాష్ట్రం కోలుకునేందుకు కేంద్ర సహకారం అవసర మని వివరించారు. కేంద్ర ఆర్థిక మంత్రితో అధికారిక సమావేశం ముగిసిన అనంతరం చంద్రబాబు ఢిల్లీలో ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా నివాసంలో జరిగే శుభకార్యానికి హాజరుకానున్నారు. కార్యక్రమం పూర్తయ్యాక రాత్రికి అమరావతికి తిరుగు ప్రయాణం కానున్నట్లు సమాచారం.

2027--28 కేంద్ర బడ్జెట్‌పై తయారీ రంగం నిపుణులతో నిర్మలా సీతారామన్ సంప్రదింపులు



రంగానికి సంబంధించిన అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు సమావేశం నిర్వహిం చారు. ఈ రంగానికి చెందిన ప్రముఖులతో ఆర్థిక మంత్రి సంప్రదింపులు జరిపారు. సమావేశానికి ఆర్థిక వ్యవహారాల శాఖ, పరిశ్రమలు, అంతర్గత వాణిజ్య ప్రోత్సాహక విభాగం, గనుల శాఖ, కార్పొరేట్ వ్యవహారాల శాఖ కార్యదర్శులు హాజరయ్యారు. కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.కేంద్ర బడ్జెట్ 2027--28కు సంబంధించి ముందస్తు సంప్రదింపుల కార్యక్రమంలో భాగంగా తయారీ రంగానికి ప్రాధాన్యం కలిగిన అంశాలపై ఈ సమావేశం నిర్వహించారు. వివిధ రంగాల ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి వారి సూచనలు, అభిప్రాయాలను బడ్జెట్ రూపకల్పన ప్రక్రియలో పరిగణనలోకి తీసుకునే దిశగా కేంద్ర ఆర్థిక శాఖ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది.మూడో విడత సంప్రదింపుల సమావేశంలో తయారీ రంగ నిపుణులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొనడం ద్వారా బడ్జెట్ రూపకల్పనకు సంబంధించిన చర్చలు కొనసాగాయి. సమావేశంలో పాల్గొన్న వారి సూచనల వివరాలు, చర్చించిన నిర్దిష్ట అంశాలు మాత్రం అధికారిక ప్రకటనలో వెల్లడించలేదు.

వేంపల్లెలో టీడీపీ నాయకుడి కారుకు నిప్పు

పులివెందుల, రాజధాని వాయిస్ : వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలోని వేంపల్లె మండలంలో సోమవారం అర్ధరాత్రి ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇడుపులపాయకు చెందిన టీడీపీ నాయకుడు పి.పి. చెన్నరాయుడు ప్రయాణిస్తున్న ఎస్‌యూవీ వాహనాన్ని గుర్తుతెలియని వ్యక్తులు అడ్డగించి నిప్పంటించారు. పంచాయతీ ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో ఈ ఘటన జరగడంతో స్థానికంగా కలకలం రేగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి చెన్నరాయుడు వేంపల్లె మండలంలోని గండి రోడ్డు మీదుగా వాహనంలో వెళుతుండగా కొందరు వ్యక్తులు అడ్డుకున్నారు. అనంతరం ఆయన కళ్లముందే కారుకు నిప్పంటించి అక్కడి నుంచి పారిపోయారు. సమాచారం అందుకున్న డీఎస్పీ మురళీ నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం వెంటనే ఘటనా స్థలానికి చేరుకుంది. మంటలను అదుపు చేసేందుకు అగ్నిమాపక సిబ్బందిని రప్పించారు. వారు మంటలను ఆర్పివేయడంతో వాహనం పూర్తిగా దగ్ధం కాకుండా చర్యలు చేపట్టారు. ఘటన జరిగిన ప్రాంతంలో ఖాళీ బీరు సీసాలు, చెప్పులను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ వస్తువులు దర్యాప్తులో కీలక ఆధారాలుగా మారే అవకాశం ఉంది.పంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు, నాయకులను భయపెట్టేందుకే ప్రత్యర్థులు ఈ దాడికి పాల్పడ్డారని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. రెండు రోజుల క్రితం టీడీపీ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి ఈ ప్రాంతంలో పర్యటించి సర్పంచ్ అభ్యర్థిగా ఎస్. గౌస్ పేరును ప్రకటించారు. ఐదు దశాబ్దాల తర్వాత ఈ స్థానంలో మైనారిటీ నాయకుడిని బరిలోకి దింపుతున్నామని, విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ఆసియాన్ దేశాలతో సహకార బలోపేతానికి ఐదు కీలక కార్యక్రమాలు ప్రకటించిన మోదీ



కీలకమనే ఉమ్మడి దృక్పథాన్ని నేతలు ఈ సమావేశంలో వెల్లడించారు.
2026ను ఆసియాన్--భారత్ సముద్ర సహకార సంవత్సరంగా నిర్వహించేందుకు చేపట్టిన కార్యక్రమాలను నేతలు ప్రశంసించారు. ఈ సహకారాన్ని దీర్ఘకాలికంగా కొనసాగించేందుకు ప్రత్యేక సముద్ర సహకార ప్రణాళికను మోదీ ప్రకటించారు. అంతరిక్ష రంగంలో యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించేందుకు ఆసియాన్--భారత్ అంతరిక్ష హ్యాకథాన్ నిర్వహణతో పాటు కీలక ఖనిజాల రంగంలో పరస్పర సహకారాన్ని పెంపొందించే కార్యక్రమాలను కూడా వెల్లడించారు.విద్యా రంగంలో సంబంధాలను బలోపేతం చేసేందుకు నలంద విశ్వవిద్యాలయంలో ఆసియాన్ దేశాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల సంఖ్యను విస్తరించనున్నట్లు మోదీ ప్రకటించారు. దీంతో ఆయా దేశాల విద్యార్థులకు భారతదేశంలో ఉన్నత విద్యను అభ్యసించే అవకాశాలు మరింత పెరగనున్నాయి. పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే దిశగా ఆసియాన్ దేశాల పర్యాటకులకు ఉచిత ఈ-వీసాలు అందించనున్నట్లు తెలిపారు.సముద్ర సహకార దీర్ఘకాలిక ప్రణాళిక, అంతరిక్ష హ్యాకథాన్, కీలక ఖనిజాల రంగంలో భాగస్వామ్యం, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల విస్తరణ, ఉచిత ఈ-వీసాలు వంటి ఐదు కార్యక్రమాల ద్వారా భారత్--ఆసియాన్ సంబంధాలను మరింత బలోపేతం చేయాలని మోదీ లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమాలు వాణిజ్యం, సాంకేతికత, విద్య, పర్యాటకం తదితర రంగాల్లో పరస్పర సహకారానికి కొత్త అవకాశాలను కల్పించనున్నాయి.

అక్వాన్ తుఫాను ప్రభావం.. భారీ వర్షాలపై కలెక్టర్ అప్రమత్తం

ఈ నెల 19, 20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
గంటకు 50--60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచన
కాలువల గండ్లు పూడ్చి వరద నీరు గ్రామాల్లోకి రాకుండా చర్యలు
అత్యవసర సహాయం కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్



గుంటూరు, రాజధాని వాయిస్ నవంబర్ 17 : అక్వాన్ తుఫాను నేపథ్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలు ఉన్నాయని కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లోకి వరద నీరు చేరకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారుల ను ఆదేశించారు. వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీరు సజావుగా వెళ్లేలా కాలువలను పరిశీలిం చాలని, ఎక్కడైనా గండ్లు ఏర్పడితే వెంటనే పూడ్చివేయాలని కలెక్టర్ ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని స్పష్టం చేశారు.ప్రజల భద్రతకు అత్యంత ప్రాధా న్యం ఇవ్వాలని, వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా సంబంధిత శాఖలు చర్యలు చేపట్టాలని, విద్యుత్ సరఫరా విషయంలోనూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే స్పందించేలా సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.రైతుల పంటలకు నష్టం కలగకుండా అవసరమైన సూచనలు అందించాలని, పశువుల రక్షణకు కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, విద్యుత్, గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొ న్నారు. తుఫాను ప్రభావం ఉన్న రోజుల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయం అందిం చాలని ఆదేశించారు.తుఫాను, భారీ వర్షాలకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి, అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోరడానికి గుంటూరు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రజలు అవసరమైన సందర్భాల్లో 08632234014 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

రెండో విడతలో 203 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు

13 మండలాల్లో సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్
1,984 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
3,42,983 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు
నవంబర్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ..
29న పోలింగ్, ఓట్ల లెక్కింపు



కడప, రాజధాని వాయిస్ : వైఎస్సార్ కడప జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకం గా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం రెండో విడత ఎన్నికలకు సంబ ంధించి నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లాలో చేపట్టిన ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం చేస్తున్న సన్నద్ధతను ఆయన వెల్లడించారు. రెండో విడతలో జిల్లాలోని 13 మండలాల పరిధిలో 203 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామ పంచాయతీల్లో సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం మొత్తం 1,984 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. జిల్లావ్యాప్తంగా 3,42,983 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని వివరించారు.ఎన్నికల నిర్వహణ కోసం 54 క్లస్టర్లు, నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 18వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుందని చెప్పారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నట్లు వెల్లడించారు. సంబంధిత కేంద్రాల్లో ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన సూచనలు అందిస్తున్నట్లు వివరించారు. నవంబర్ 29వ తేదీన పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టనున్న నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఎన్నికల సిబ్బంది నియామకం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సామగ్రి పంపిణీ వంటి అంశాలను ప్రణాళికా బద్ధంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బ్యాలెట్ పెట్టెల భద్రతతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఇతర ఏర్పాట్లను కూడా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు.ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సంబంధిత అధికారులు సమన్వయం తో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి, ఎన్నికల నిబంధనలకు అనుగు ణంగా విధులు నిర్వహించేందుకు సిబ్బందిని సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు యంత్రా ంగం పూర్తి సన్నద్ధతతో ఉందని కలెక్టర్ వెల్లడించారు.

బాపట్ల కలెక్టరేట్‌లో గ్రంథాలయం ప్రారంభం



బాపట్ల, రాజధాని వాయిస్ : : బాపట్ల కలెక్టరేట్‌లో ఉద్యోగు ల్లో పుస్తక పఠనాసక్తిని పెంపొందించే లక్ష్యంతో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వి. చొరవతో ఈ గ్రంథాలయం అందుబాటులోకి వచ్చింది. కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు, సిబ్బందికి పుస్తకాలు చదివే అవకాశం కల్పించా లనే ఉద్దేశంతో ఈ ఏర్పాటును చేపట్టారు.గ్రంథాలయం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన కలెక్టర్ తొలుత ఐదు పుస్తకాలను అందించారు. ఉద్యోగులు కూడా తమవంతుగా పుస్తకాలను అంది ంచాలని ఆయన పిలుపునిచ్చారు. దీంతో కలెక్టరేట్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు స్వచ్ఛందంగా పుస్తకాలను బహూకరిస్తున్నారు. ఈ విధంగా గ్రంథాలయంలో పుస్తకాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది.కలెక్టర్ ఇచ్చిన పిలుపునకు స్పందించిన ఉద్యోగులు తమ వద్ద ఉన్న పుస్తకాలను గ్రంథాలయానికి అందిస్తున్నారు. పుస్తకాలను పంచుకోవడం ద్వారా అందరికీ చదివే అవకాశం కల్పించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఉద్యోగుల భాగస్వామ్యంతో గ్రంథాలయం అభివృద్ధి చెందుతోం ది.పుస్తక పఠనం వ్యక్తిగత జ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తుంది. ఈ నేపథ్యంలో కలెక్టరేట్‌లో గ్రంథాలయం ఏర్పాటు చేయడం ద్వారా ఉద్యోగుల్లో చదివే అలవాటును ప్రోత్సహించేందుకు అవకాశం ఏర్పడింది. వివిధ అంశాలకు సంబంధించిన పుస్తకాలను అందుబాటులో ఉంచడం ద్వారా జ్ఞానాన్ని పంచుకునే వేదికగా దీనిని తీర్చిదిద్దు తున్నారు.కలెక్టర్ చొరవతో ప్రారంభమైన ఈ గ్రంథాలయానికి ఉద్యోగుల నుంచి స్వచ్ఛంద సహకారం లభిస్తోంది. పుస్తకాలను అందించేందుకు ఉద్యోగులు ముందుకు రావడంతో గ్రంథా లయానికి మరింత ప్రోత్సాహం లభిస్తోంది. పుస్తక పఠనాన్ని ప్రోత్సహిస్తూ జ్ఞానాన్ని పంచే వేదికగా బాపట్ల కలెక్టరేట్ గ్రంథాలయం రూపుదిద్దుకుంటోంది.

విశాఖలో డ్రగ్స్ కలకలం.. ముగ్గురు యువకుల పట్టివేత

విశాఖపట్నం, రాజధాని వాయిస్ :విశాఖపట్నంలోని మారికవలస ప్రాంతంలో డ్రగ్స్ కలకలం రేపింది. డ్రగ్స్, కత్తితో ఉన్న ముగ్గురు యువకులను స్థానికులు పట్టుకున్నట్లు సమాచారం. వారి వద్ద మత్తు పదార్థాలు, మత్తు ఇంజక్షన్లు, కత్తి, ఇతర మారణాయుధాలు లభించినట్లు తెలిసింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.యువకుల వద్ద అనుమానాస్పద వస్తువులు కనిపించ డంతో కాలనీవాసులు వారిని నిలువరించినట్లు సమాచారం. అనంతరం ముగ్గురినీ ఓ స్తంభానికి కట్టేసి మహిళలు, ఇతర స్థానికులు దేహశుద్ధి చేసినట్లు తెలుస్తోంది. ఈ ఘటనతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొన్నట్లు సమాచారం.పట్టుబడిన యువకుల వద్ద లభించినట్లు చెబుతున్న మత్తు పదార్థాలు, ఇంజక్షన్లు, ఆయుధాలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. యువతలో మత్తు పదార్థాల వినియోగం పెరుగుతోందన్న చర్చ మరోసారి తెరపైకి వచ్చింది. కాలనీల్లో ఇలాంటి కార్యకలాపాలు కొనసాగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.యువకుల వద్ద లభించిన వస్తువుల స్వరూపం, వాటి వినియోగం, ఈ ఘటన వెనుక ఉన్న కారణాలపై అధికారిక వివరాలు వెల్లడికావాల్సి ఉంది. పట్టుబడిన ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారా, వారిపై ఎలాంటి కేసులు నమోదు చేశారనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడయ్యే అవకాశం ఉంది.మత్తు పదార్థాల వినియోగం, అక్రమ సరఫరా వంటి అంశాలపై పోలీసులు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. యువతను మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు అవగాహన కార్యక్రమాలతో పాటు అక్రమ కార్యకలాపాలపై నిఘా పెంచాలని కోరుతున్నారు. ఈ ఘటనపై అధికారిక ప్రకటన వెలువడితే మరిన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది.

మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి రూ.4.56 లక్షల ఆర్థిక సాయం




కర్నూలు, రాజధాని వాయిస్ : అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ సి. రఘు కుటుంబానికి కర్నూలు జిల్లా పోలీసు శాఖ ఆర్థిక సహాయం అందించింది. రూ.4.56 లక్షల సహాయానికి సంబంధించిన చెక్కును జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ రఘు కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబా నికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు పోలీసు శాఖ వెల్లడించింది.రఘు మృతితో ఆయన కుటుంబం ఆపదలో పడిన నేపథ్యంలో తోటి పోలీసు సిబ్బంది తమ వంతు సహకారం అందించారు. పోలీసు శాఖలో పనిచేసే సహచరుడి కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు ముందుకొచ్చారు. అందరి సహకారంతో సమకూరిన మొత్తాన్ని కుటుంబానికి అందజేయడం ద్వారా తమ మధ్య ఉన్న పరస్పర సహకార భావాన్ని చాటుకున్నారు. రూ.4.56 లక్షల చెక్కును ఎస్పీ విక్రాంత్ పాటిల్ కుటుంబ సభ్యులకు అందించారు. అనారోగ్యంతో సహచరుడిని కోల్పోయిన సమయంలో ఆయన కుటుంబానికి తోటి సిబ్బంది అండగా నిలవడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. పోలీసు కుటుంబాల్లో పరస్పర సహకారం, ఆప్యాయతకు ఈ ఆర్థిక చేయూత నిదర్శనంగా నిలిచింది.ఆపదలో ఉన్న కుటుంబానికి అవసరమైన సమయంలో సహాయం అందించడం ద్వారా పోలీసు సిబ్బంది సామాజిక బాధ్యతను చాటుకున్నారు. విధి నిర్వహణలో కలిసి పనిచేసే సహచరుల కుటుంబాల సంక్షేమం పట్ల చూపిన శ్రద్ధ పలువురి ప్రశంసలు అందుకుంటోంది. రఘు కుటుంబానికి అందించిన ఈ సహాయం వారి కష్టకాలంలో కొంత ఆర్థిక భరోసాను కల్పించ నుంది.పోలీసు శాఖలో పనిచేసే సిబ్బంది మధ్య ఐక్యత, మానవీ యత, పరస్పర సహకారం కొనసాగాలని పలువురు ఆకాంక్షిం చారు. అనారోగ్యంతో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిన కర్నూలు పోలీసుల ఔదార్యం అభినందనీయమని పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు బాపట్ల పోలీసుల పటిష్ట భద్రతా చర్యలు



బాపట్ల, రాజధాని వాయిస్ : స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు బాపట్ల జిల్లా పోలీసులు పటిష్టమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు పోలీసు యంత్రాంగం ఎన్నికల భద్రతపై దృష్టి సారించింది. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అవసరమై న చర్యలు తీసుకుంటున్నారు.ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భద్రత కల్పిం చడమే లక్ష్యంగా చర్యలు చేపట్టారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు అధికారులు అప్రమ త్తంగా ఉండాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటింగ్ జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు.ఎన్నికల నిర్వహణలో పారదర్శకతకు భంగం కలగకుండా పోలీసు శాఖ తనవంతు బాధ్యతలు నిర్వర్తించనుంది. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు ఉల్లంఘించే చర్యలపై నిఘా ఉంచనున్నారు. జిల్లా లోని ఎన్నికల ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిస్థితిని దృష్టిలో ఉంచు కుని ముందస్తు చర్యలను అమలు చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించాలని ఆదేశించినట్లు జిల్లా పోలీసు శాఖ తెలిపింది. ఎన్నికల సమయం లో ప్రజలకు భద్రతపై భరోసా కల్పించేందుకు చర్యలు కొనసాగ నున్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా, స్వేచ్ఛగా, పారదర్శకంగా జరిగేలా ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసు శాఖ కోరింది. ఎన్నికల నిబంధన లను పాటిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించింది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు భద్రతా చర్యలను కొనసాగించనున్నట్లు వెల్లడించింది.

తుపాను నేపథ్యంలో బాపట్ల జిల్లా ప్రజలకు కలెక్టర్ హెచ్చరిక



బాపట్ల, రాజధాని వాయిస్ : తుపాను ముప్పు నేపథ్యంలో బాపట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం అవసరమైన జాగ్రత్తలు తీసుకో వాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం నవంబర్ 20న నెల్లూరు నుంచి తుని మధ్య తుపాను తీరం దాటే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ఈ నేపథ్యంలో కోస్తాంధ్ర ప్రాంతంలో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారే సూచనలు ఉన్నాయని వివరించారు. తుపాను కదలికలు, దాని తీవ్రతపై వాతావరణ శాఖ వెలువరించే తాజా సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులకు సూచించారు. నవంబర్ 19, 20 తేదీల్లో కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసినట్లు పేర్కొన్నారు. వర్షాల ప్రభావంతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకు ండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశిం చారు. పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టి, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.జిల్లా ప్రజలు వాతావరణ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో నివసించే వారు అధికారుల సూచనలను నిర్లక్ష్యం చేయకుండా పాటించాలని తెలిపారు. తుపాను ప్రభావం ఉన్న సమయంలో అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండటంతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అధికార యంత్రాంగం అందించే సమాచారాన్ని అనుసరించాలని సూచించారు. మత్స్యకారులు తదుపరి అధికారిక సూచనలు వచ్చే వరకు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. తుపానుకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వచ్చే ధ్రువీకరించని వార్తలను నమ్మకు ండా, వాతావరణ శాఖ, జిల్లా యంత్రాంగం విడుదల చేసే అధికా రిక సమాచారాన్నే అనుసరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

దాసరి వీరయ్య అరెస్టు రాజకీయ కక్షసాధింపే: వెన్నపూస రవీంద్రరెడ్డి

- పీడీ యాక్ట్ నమోదు చేయడంపై వైఎస్సార్‌సీపీ నేత అభ్యంతరం
- కూటమి ప్రభుత్వం రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపణ
- వీరయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ, భరోసా
- న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని వెల్లడి



గుంటూరు, రాజధాని వాయిస్ : దుగ్గిరాలకు చెందిన వైఎ స్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, పంచాయతీరాజ్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి వీరయ్యపై పీడీ యాక్ట్ నమోదు చేసి అరెస్టు చేయడాన్ని ఆ పార్టీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రరెడ్డి ఖండించారు. ఈ చర్య రాజకీయ కక్షసాధింపులో భాగంగానే జరిగిందని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వీరయ్యకు ఉన్న ప్రజాదరణను తట్టుకో లేకే ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాజకీయంగా ఎదుర్కోలేక పోలీసు కేసులను అస్త్రంగా ఉపయోగించుకుంటున్నారని రవీంద్రరెడ్డి ఆరోపించారు. ప్రతిపక్ష నాయకులపై కేసులు నమోదు చేయించి వేధించడం ప్రజాస్వా మ్యానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు. రాజకీయ ప్రత్యర్థులను ప్రజాక్షేత్రంలో ఎదుర్కోవాల్సిన ప్రభుత్వం అధికారాన్ని ఉపయో గించి ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు.ఈ సందర్భంగా ఆయన దాసరి వీరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో కుటుంబ సభ్యులు ఆందోళన చెందవద్దని, పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వైఎస్సా ర్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పార్టీ నాయకత్వం బాధిత కుటుంబానికి తోడుగా నిలుస్తారని తెలిపారు.వీరయ్యకు న్యాయం జరిగే వరకు న్యాయపరమైన పోరాటం కొనసాగిస్తామని రవీం ద్రరెడ్డి స్పష్టం చేశారు. చట్టపరమైన మార్గాల్లో సమస్యను ఎదుర్కొ ంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని ప్రతిపక్ష నాయకులను వేధించే చర్యలకు కూటమి ప్రభుత్వం స్వస్తి పలకాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పక్షాలకు, రాజకీయ నాయకులకు ఉన్న హక్కులను గౌరవించాలని రవీంద్రరెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే చర్యలను ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇలాంటి రాజకీయ కక్షసాధింపు చర్యలకు వైఎస్సార్‌సీపీ వెనుకడుగు వేయ బోదని ఆయన స్పష్టం చేశారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి విజయాన్నే లక్ష్యంగా పెట్టుకోవాలి మంత్రి ఆనం



నెల్లూరు.నవంబర్ 17 రాజధాని వాయిస్ : రాబోయే పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నెల్లూరులోని తన నివాసంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని ఏఎస్ పేట, సంగం, చేజర్ల మండలాల ముఖ్య నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. సాధ్యమైన చోట సర్పంచ్ స్థానాలను ఏకగ్రీవం చేసుకునేలా నాయకులు ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఏఎస్ పేట, సంగం, చేజర్ల మండలాల ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, ఏఎంసీ, పీఏసీఎస్, వాటర్ యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

అక్వాన్ తుపాను హెచ్చరికలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్పీ జగదీష్ ఆదహళ్లి



నరసరావుపేట.నవంబర్ 17 రాజధాని వాయిస్ : అక్వాన్ తుపాను ప్రభావంతో నవంబర్ 18 నుంచి 21 వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా ఎస్పీ జగదీష్ ఆదహళ్లి కోరారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా లోతట్టు ప్రాంతాల్లో బందోబస్తు, ప్రమాదకర వాగుల వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రాకపోకలను పర్యవేక్షించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ఏ ఆపదలోనైనా వెంటనే 112 నంబర్‌కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

పల్నాడు జిల్లాలో రెండో దశ పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ భద్రత ఎస్పీ జగదీష్ ఆదహళ్లి

సత్తెనపల్లి/పెదకూరపాడు.నవంబర్ 17 రాజధాని వాయిస్ : పల్నాడు జిల్లాలో రెండో దశ గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియకు పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. నవంబర్ 18 నుంచి 20 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా, నవంబర్ 29న పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నారు.సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల పరిధిలోని 9మండలాల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎస్పీ జగదీష్ ఆదహళ్లి పోలీసు అధికారులను ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, 100 మీటర్ల పరిధిలో నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.సమస్యాత్మక గ్రామాల్లో డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు ఫుట్ పెట్రోలింగ్, విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలుంటాయని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన భద్రతా వాతావరణం కల్పిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

కార్మికుల కన్నీళ్లు పట్టించుకోరా?

శ్రీ చక్ర సిమెంట్ యాజమాన్యం మొండి వైఖరి వీడాలి
కార్మికులకు అండగా ఉంటాం : షేక్ హుస్సేన్, చప్పిడి రాము
శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ ప్రధాన ద్వారం వద్ద వంట వార్పు కార్యక్రమం





కారంపూడి.నవంబర్ 17రాజధాని వాయిస్ : శ్రీ చక్ర సిమెంట్ ఫ్యాక్టరీ మూతపడటంతో కార్మిక కుటుంబాలు పడుతున్న ఇబ్బందులను యాజమాన్యం గుర్తించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ అన్నారు. కార్మికుల కుటుంబాలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతుంటే యాజమాన్యం స్పందించకపోవడం సరికాదన్నారు. ఫ్యాక్టరీని వెంటనే తెరిచి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఫ్యాక్టరీ ప్రధాన గేటు వద్ద కార్మికులు, వారి కుటుంబ సభ్యులు వంటా వార్పు కార్యక్రమం నిర్వహించి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా షేక్ హుస్సేన్ మాట్లాడుతూ, కార్మిక కాలనీలో విద్యుత్, తాగునీరు లేక చిన్నపిల్లలతో కుటుంబాలు పడుతున్న ఇబ్బందులు బాధాకరమన్నారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. ఫ్యాక్టరీ తెరిచే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. టీడీపీ నాయకుడు చప్పిడి రాము మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. కార్మికులు ఉపాధి కోల్పోయి కుటుంబాలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారి సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ముందుకు రావాలన్నారు. కార్మికులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.మాచర్ల నియోజకవర్గ ఏఐటీయూసీ కార్యదర్శి మిద్దెపోగు బాబురావు మాట్లాడుతూ కార్మిక శాఖ ఆధ్వర్యంలో పలుమార్లు సమావేశాలు జరిగినా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. యాజమాన్యం మొండి వైఖరి విడనాడి కార్మికులతో చర్చలు జరపాలని కోరారు. ఫ్యాక్టరీ తెరిచే వరకు ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అక్కినపల్లి బాలయ్య, జిల్లా సమైక్య అధ్యక్షురాలు ఏకేనాగమణి , కారంపూడి మండల సిపిఐ కార్యదర్శి షేక్ సైదా, రెంటచింతల మండల సిపిఐ కార్యదర్శి కేతావత్ రంగనాయకులు , గాలిబ్, ఏఐటీయూసీ నాయకుడు వెంకట్రావు, మేకపోతు చిన్నకోటిరెడ్డి, సూర్య హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

లైమ్ సిటి చైర్మన్, వైస్ చైర్మన్‌కు ఘన సత్కారం



పిడుగురాళ్ల. నవంబర్ 17 రాజధాని వాయిస్: పట్టణ మునిసిపల్ నూతన చైర్మన్ షేక్ బాబావలి, వైస్ చైర్మన్ జూలకంటి సురేష్, 25వ వార్డు కౌన్సిలర్ పాండురంగ శ్రీనివాస రావులను పిడుగురాళ్ల పట్టణ ది ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ మరియు ఎంటర్ప్రైజెస్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, లైమ్ సిటి అభివృద్ధిలో నూతన చైర్మన్ బాబావలి,వైస్ చైర్మన్ సురేష్ ఆధ్వర్యంలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు,ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నాయకత్వంలో అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు.

పరోక్ష ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్ కృతికా శుక్లా

పల్నాడు, రాజధాని వాయిస్ :: మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ), జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీపీ) అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కోఆప్టెడ్ సభ్యుల పరోక్ష ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ కృతికా శుక్లా ఐఏఎస్ అధికారులను ఆదేశించారు.ఈ నెల 19వ తేదీన మండల ప్రజా పరిషత్‌లకు, 20వ తేదీన జిల్లా ప్రజా పరిషత్‌కు పరోక్ష ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీఓలు, జిల్లా పరిషత్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలు, చట్టపరమైన నిబంధనలు, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అధికారులు క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసుకోవాలని, విధుల కేటాయింపు నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రతి అంశంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

విద్యార్థులకు చట్టాలు, సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన



బాపట్ల, రాజధాని వాయిస్ : విద్యార్థుల్లో భద్రత, చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు బాపట్ల జిల్లా పోలీసులు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు విద్యార్థులకు పలు కీలక అంశాలపై వివరించారు. వ్యక్తిగత భద్రతతో పాటు సమాజంలో బాధ్యతాయు తంగా వ్యవహ రించాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నారు. బాలలపై లైంగిక వేధింపులు, దాడులను నిరోధించేందుకు రూపొందించిన పోక్సో చట్టంలోని అంశాలను విద్యార్థులకు వివరించారు. పిల్లలపై జరిగే అనుచిత ప్రవర్తనను గుర్తించడం, అలాంటి పరిస్థితులు ఎదురైన ప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. బాలల రక్షణకు చట్టం కల్పిస్తున్న హక్కుల గురించి తెలియజేశారు. మహిళల భద్రతకు ఉపయోగపడే శక్తి యాప్ వినియోగ విధానా న్ని కూడా పోలీసు అధికారులు వివరించారు. అత్యవసర పరిస్థితు ల్లో ఈ యాప్ ద్వారా పోలీసుల సహాయం ఎలా పొందవచ్చో తెలి యజేశారు. సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే సందేశాలు, లింకులు, ఫోన్ కాల్స్ పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు శిరస్త్రా ణం ధరించడం ప్రాణ రక్షణకు ఎంత ముఖ్యమో వివరించారు. రహదారి భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాల ముప్పును తగ్గించుకోవచ్చని తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య, సామాజిక దుష్పరిణామాలను వివరించి, వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు తమకు లేదా ఇతరులకు ఎదురయ్యే వేధింపులు, మోసాలు, ప్రమాదకర పరిస్థితుల గురించి పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. చిన్న వయసులోనే భద్రతా అంశాలపై అవగాహన కలిగి ఉండటం భవిష్యత్తులో సరైన నిర్ణయాలు తీసుకోవడానికి దోహదపడుతుందని వివరించారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్ సాయికాంత్ వర్మ



గుంటూరు, రాజధాని వాయిస్ : పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్న ట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.యం. సాయికాంత్ వర్మ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఎన్నికల షెడ్యూల్, ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు. ఎంటీఎంసీ, పొన్నూరు మున్సిపాలిటీలకు నవంబర్ 26న ఎన్నికలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 30న చేపట్టనున్నట్లు కలెక్టర్ వెల్లడిం చారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి ఈ నెల 21, 22 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించినట్లు వివరించారు. ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగిం చుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశ పోలింగ్ నవంబర్ 29న, మూడో దశ పోలింగ్ డిసెంబర్ 2న నిర్వహించనున్నట్లు సాయికాంత్ వర్మ ప్రకటించారు. ఆయా దశల్లో ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను అధికారులు చేపడుతున్నారని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలను స్వేచ్ఛగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్న ట్లు కలెక్టర్ చెప్పారు. ఎన్నికల విధుల నిర్వహణ, భద్రత, ఇతర అవస రాలపై సంబంధిత శాఖలు సమష్టిగా పనిచేస్తున్నాయని తెలి పారు. ఎన్నికల నిర్వహణకు ఇప్పటికే సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటు హక్కు కీలకమని పేర్కొన్న కలెక్టర్, అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యం పెరగాలని, ఓటర్లు బాధ్యతతో పోలింగ్‌లో పాల్గొనాలని కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి పాల్గొన్నారు.

నక్కపల్లి, ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన రేంజ్ ఐజీ



నక్కపల్లి, రాజధాని వాయిస్ :: విశాఖపట్నం రేంజ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ గోపీనాథ్ జట్టి అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి సర్కిల్ పోలీస్ కార్యాలయం, ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్లను వార్షిక తనిఖీ చేశారు. ఎస్.రాయవరం మండలం అద్దరోడ్డులో ఉన్న నక్కపల్లి సర్కిల్ కార్యాలయానికి చేరుకున్న ఐజీకి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. అనంత రం కార్యాలయ నిర్వహణ, పోలీసు వ్యవస్థ పనితీరును ఐజీ పరిశీ లించారు. నక్కపల్లిలో హెటిరో సంస్థ సామాజిక బాధ్యత నిధులతో నిర్మిస్తున్న మోడల్ పోలీస్ స్టేషన్ భవన పనులను ఐజీ పరిశీలిం చారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, సంస్థ ప్రతినిధులతో కలిసి నిర్మాణ పురోగతిని తెలుసుకున్నారు. భవనంలోని గదులు, పోలీసు సిబ్బందికి కల్పించనున్న వసతుల వివరాలను అడిగి తెలుసుకుని పనులపై సమీక్ష నిర్వహించారు.తదుపరి ఎస్.రాయవరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన గోపీనాథ్ జట్టి అక్కడి రికార్డులను క్షుణ్ణం గా తనిఖీ చేశారు. స్టేషన్ సిబ్బందితో మాట్లాడి విధుల నిర్వహణ, పనితీరు, ఎదురవుతున్న సమస్యల గురించి ఆరా తీశారు. విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందించే సేవల్లో బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీసు అధికా రులు, మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ గత గ్రామపంచా యతీ ఎన్నికల సమయంలో ఘర్షణలు, వివాదాలు జరిగిన ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని ఐజీ ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టడంతోపాటు రౌడీషీటర్లు, సమస్యాత్మక వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అవసర మైన ప్రాంతాల్లో పోలీసు పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఈ వార్షిక తనిఖీల్లో నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, నక్కపల్లి రూరల్ సీఐ ఎల్.రామకృష్ణ, నక్కపల్లి యూపీఎస్ సీఐ మురళి, ఎస్.రాయవరం ఎస్సై ఎస్.రమేష్, కోటవురట్ల ఎస్సై విజయ్ కుమార్‌తోపాటు పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యువతలోని ప్రతిభను ప్రోత్సహించాలి: కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

జిల్లా స్థాయి యువజనోత్సవం--2026లో ప్రతిభావంతులకు అవార్డులు, ప్రశంసాపత్రాలు ప్రదానం



పల్నాడు, నవంబర్ 17 రాజధాని వాయిస్ : యువతలో దాగి ఉన్న ప్రతిభ ను వెలికితీసి, వారి సృజనాత్మకతకు తగిన గుర్తింపు కల్పించేం దుకు యువజనోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్ కృతికా శుక్లా ఐఏఎస్ అన్నా రు.మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవం--2026లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పలు వురు విద్యార్థులు, యువ ప్రతిభావంతులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభ, సృజనాత్మక తను ప్రదర్శించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన యువత కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా ప్రతిభ కనబరిచిన యువతకు ప్రశంసాపత్రాలు, అవార్డులు, జ్ఞాపికలను అందజేసి అభినందించారు. యువత తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుంటూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహి ంచాలని ఆకాంక్షించారు.యువతకు తమ నైపుణ్యాలను ప్రదర్శిం చేందుకు తగిన అవకాశాలు కల్పించడం, వారి విజయాలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందుతు ందని కార్యక్రమంలో వివరించారు. ఇటువంటి వేదికలు యువ తలో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మక ఆలోచనలు, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. యువత తమ ప్రతిభను సమాజ అభివృద్ధికి ఉపయోగిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఈ యువజనోత్సవం సందేశాన్నిచ్చింది.

ఇంద్రకీలాద్రిపై వైభవంగా కార్తీక మాస ప్రత్యేక పూజలు

విజయవాడ, రాజధాని వాయిస్ : పవిత్ర కార్తీక మాసం సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యక్ర మాలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకాశదీపం, సహస్ర లింగార్చన, సహస్ర దీపాలంకరణ, ఊయల సేవ కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. స్థానాచార్యులు వి. శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా పూజా క్రతువులు నిర్వహించారు. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహిం చడంతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో అలరారింది.ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ) పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

PRINTED, PUBLISHED AND OWNED BY PAGALA PURNA CHANDRA RAO. MUTUKURU (POST) DURGI MANDAL MACHERLA CONSTITUENCY. PALNADU DISTRICT.AP.DOOR N0 0-004 PINCODE 522612 PHONE NUMBER 9030343195. PRINTED AT SRI KANAKA BHARGAV OFF-SET PRINTERS. MAIN ROAD ANJANEYA COLONY REDDYPALEM GUNTUR 522009 ANDHRA PRADESH . EDITOR :PAGALA PURNA CHANDRA RAO
RNI NO :APTEL/2023/90201PHONE NUMBER : 9030343195.EMAIL. rajadhanivoicedaily@gmail.com